క్లుప్తంగా

జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా అల్లూరయ్య



నూతన ప్రిన్సిపాల్ సన్మానిస్తున్న అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది.

మర్రిపూడి: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా బత్తుల చిన అల్లూరయ్య సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన సి.తారక్‌నాథ్ ఒంగోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా కొనసాగుతున్నారు. చిన్న అల్లూరయ్య ఉప్పుగుండూరులో కెమిస్ట్రీ అధ్యాపకునిగా పనిచేస్తూ పదోన్నతిపై మర్రిపూడి జూనియర్ కళాశాలకు రెగ్యులర్ ప్రిన్సిపాల్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనను అధ్యాపకులు, సిబ్బంది సత్కరించారు.

103 మందికి వైద్య పరీక్షలు



ప్రజలకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ మణిదీపిక

వలేటివారిపాలెం: ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఫ్యామిలీ డాక్టర్ ప్రవేశపెట్టారని డాక్టర్ మణిదీపిక అన్నారు. మండలంలోని పోకూరులో సోమవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యాక్రమాన్ని నిర్వహించారు. 103 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గర్భిణులు, బాలింతలు, పిల్లలు వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు.

నారాయణస్వామి ఆలయ ఆదాయం రూ.1.72 లక్షలు

సీఎస్‌పురం(పామూరు): నారాయణస్వామి ఆలయ ఆదివారం ఆదాయం రు.1,72,131 వచ్చినట్లు వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన ఆదినారాయణ, ఈఓ శ్రీగిరిరాజు నరసింహబాబు, కొమ్మినేని వెంకట్రావు తెలిపారు. స్వామి దర్శన టిక్కెట్ల విక్రయం ద్వారా రూ.69,320 లడ్డు ప్రసాదం అమ్మకంద్వారా రూ.12,465, అన్నదానం పథకానికి విరాళాలుగా రూ.35,970, మహాప్రాకార నిర్మాణానికి రూ.36,376, ఇతర విరాళాలు రూ.18 వేల ఆదాయం వచ్చినట్లు వారు పేర్కొన్నారు.

ఐదు వాములు దగ్ధం



మంటలార్పుతున్న ఫైర్ సిబ్బంది

హనుమంతునిపాడు: మండలంలోని తిమ్మారెడ్డిపల్లిలో మూడు వరిగడ్డి వాములు, రెండు అలసంద పొట్టు వాములు దగ్ధమయ్యాయి. గ్రామానికి చెందిన హనుమాటి అంకయ్య, మన్నెం నరసింహులకు చెందిన వరిగడ్డి, అలసంత పొట్టు వాములకు ఆకతాయిలు చేసిన పనికి నిప్పంటుకొని వాములు దగ్ధమయ్యాయి. ఎవరో ఆకతాయిలు చేసిన పనికి పశువుల నోటికాడి పశుగ్రాసం కాలి బూడిదైనట్లు బాధితులు వాపోయారు. కనిగిరి ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించడంతో సిబ్బంది హుటాహుటిన వచ్చి మంటలను అదుపు చేశారు. కనిగిరి ఫైర్ అధికారి ఆర్ రామక్రిష్ణ, సిబ్బంది బి. సత్యనారాయణ, కె. కొండలు, బి.శ్రీనివాసులు మంటలను అదుపు చేశారు. సూమారు రూ.80 వేల నష్టం వాటిల్లింది.

వాసవీక్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

పామూరు: స్థానిక కనిగిరి రోడ్డులో వాసవీక్లబ్ గవర్నర్ మంచికంటి రమేష్‌బాబు, ఐఈసీ కోటా సురేష్‌బాబు ఆధ్వర్యంలో వాసవీక్లబ్ సభ్యులు సోమవారం 500 మందికి మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని వాసవీక్లబ్ అధ్యక్షురాలు విశ్వనాథుని శ్రీలక్ష్మి ప్రారంభించారు. గాదంశెట్టి సువర్ణలక్ష్మి, శ్రీరాం పద్మజ, కోటా స్వర్ణ, ముప్పసాని సత్యవతి, దరిశి అనంతలక్ష్మి, ముప్పసాని మాధురి, పలువురు వాసవీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

డీప్ బోర్ మోటారు, స్టార్టర్ ధ్వంసం

మర్రిపూడి: మండలంలోని ధర్మవరం గ్రామ దళితవాడలో వాడుక నీటి కోసం ఏర్పాటు చేసిన డీప్‌బోర్ మోటారు, స్టార్టర్ బాక్స్‌ను గుర్తు తెలియని వ్యక్తులు నాలుగు రోజుల క్రితం ధ్వంసం చేశారు. దీంతో గ్రామంలోని 1500 మంది ప్రజలు తీవ్ర నీటి ఎద్దడితో అవస్థలు పడుతున్నారు. పశువులకు కూడా సరిగ్గా నీరు లేవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుర్తు తెలియని వ్యక్తుల దుశ్చర్య వల్ల రూ.50 వేలు నష్టం వాటిల్లిందని, మరమ్మతులు చేయించి నీటి సరఫరాను పునరుద్ధరిస్తామని స్థానిక సర్పంచ్ గంగిరెడ్డి రమణారెడ్డి తెలిపారు.



స్టార్టర్ బాక్స్‌ను ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

సంక్షేమ రాజ్యం మళ్లీ తెచ్చుకుందాం

- వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్



నేరేడుపల్లి ప్రచారంలో వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ, ఇతర నేతలు

పీసీపల్లి: రెండు నెలలు కష్టపడి పనిచేసి సంక్షేమ ప్రభుత్వాన్ని మళ్లీ తెచ్చుకుందామని వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని నేరేడుపల్లిలో రెడ్డి కార్పొరేషన్ చైర్మన్, కనిగిరి ఎన్నికల పరిశీలకుడు చింతలచెరువు సత్యనారాయణరెడ్డితో కలిసి పర్యటించారు. తొలుత వారికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని ప్రతి గడపకు తిరిగి జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలను వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఐదేళ్ల జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని రంగాల్లో సుభిక్షంగా ఉందన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో రాష్ట్రం ఏ విధంగా దోపిడీకి గురైందో ప్రజలందరికీ తెలుసన్నారు. గ్రామాల్లో సచివాలయ, వలంటీర్ల వ్యవస్థ ద్వారా పాలను ప్రజల ముంగిటకే తీసుకువచ్చిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. చంద్రబాబు హయాంలో జన్మభూమి కమిటీలు ప్రజలను ఏ విధంగా ఇబ్బందులకు గురి చేశాయో గుర్తు చేసుకోవాలన్నారు. రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెర్వు సత్యానారాయణ మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డిని ఎదుర్కొనే ధైర్యం లేక భయంతో పార్టీలన్నీ పొత్తులు పెట్టుకొని వస్తున్నాయన్నారు. ఎన్ని పార్టీలు పొత్తులు పెట్టుకొని ఏకమైనా వైఎస్సార్ సీపీ విజయాన్ని ఎవ్వరూ ఆపలేరన్నారు. కనిగిరి అభ్యర్థిగా దద్దాల నారాయణ యాదవ్‌తో పాటు ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

కార్యక్రమంలో మండల కన్వీనర్ బొర్రారెడ్డి, ఓకేరెడ్డి, మాజీ జెడ్పీటీసీ కొండ్రు నరసింహారావు, వై మోహన్‌రెడ్డి, కొండారెడ్డి, మూలె గోపాల్‌రెడ్డి, పిచ్చిరెడ్డి, వెంకటరావు, కోటిరెడ్డి, భూమిరెడ్డి కొండారెడ్డి, నరేంద్ర చౌదరి, బాలనర్సారెడ్డి, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి



ఇంటింటి ప్రచారంలో చైర్మన్ గఫార్, పార్టీ నేతలు

కనిగిరి రూరల్: నవరత్నాల పథకాలతో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన సంక్షేమ ప్రభుత్వాన్ని మరో మారు ఆశీర్వదించాలని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని రెండో వార్డులో కౌన్సిలర్ వేల్పుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఇంటింటికీ వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలతో ప్రతి ఇంట్లో రూ.లక్ష నుంచి రూ.20 లక్షల వరకు లబ్ధి చేకూరిందన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో సంక్షేమ లబ్ధిదారులంతా ఫ్యాను గుర్తుకు ఓటేసి దద్దాల నారాయణను ఎమ్మెల్యేగా, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేయాలని కోరారు. కార్యక్రమంలో వైద్య విభాగం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పెరుగు మురళీకృష్ణా యాదవ్, మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని సుజాతరెడ్డి, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, వైస్ చైర్మన్ ఆర్ మాణిక్యరావు, దేవకి సత్యావతి, కనమర్లపుడి లక్ష్మీ మోహన్, శ్రీరాం సతీష్, జి.అబ్రహం లింకన్, పులి శ్రీను, చింతం శ్రీను, ఎస్‌కే ఖాజా, దేవకి రాజీవ్, దేవరాజ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ రసూల్, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, చెరుకూరి కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో పేదలకు న్యాయం



మాట్లాడుతున్న బుర్రా మధుసూదన్‌యాదవ్

- వైఎస్సార్ సీపీ కందుకూరు అభ్యర్థి, కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కందుకూరు: పేదలను ఆర్థికంగా బలోపేతం చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతోనే పేదలకు న్యాయం జరుగుతుందని, ప్రతి ఇంట్లో సంక్షేమం వెల్లివిరియాలంటే మరోసారి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నిక కావాల్సిన అవసరం ఉందని వైఎస్సార్ సీపీ కందుకూరు అభ్యర్థి, ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. స్థానిక విజయ బాలాజీ కళ్యాణ మండపంలో సోమవారం నియోజకవర్గంలోని పాస్టర్లతో ఆయన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రభువైన ఏసుక్రీస్తు బోధనలు అనాథలు, అభాగ్యులకు అందిస్తూ వారి జీవితాల్లో మార్పు తీసుకొచ్చేందుకు పాస్టర్‌లు చేస్తున్న సేవ అభినందనీయమన్నారు. అదే కోవలో పేదల పక్షాన నిలబడి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆదరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం చేసిన మంచిని సమాజంలోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. పేదలకు న్యాయం చేసేందుకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో బుర్రా పాల్గొన్నారు. పాస్టర్‌లు బాలసుందరం, బొనిగెల శ్యామ్, గోనుగుంట తిమోతి, దువ్వూరి యాకోబు, గద్దం జాన్, ఎపప్రా, పానుగోటి ప్రభాకర్, అనిల్, ఆలూరి కాలేబు, గిరి రమేష్, సుభాష్‌పాల్, శ్యామ్యేలు, జి జాన్ ఆల్బర్ట్ చంద్రపాల్, నజరేయ తదితరులు పాల్గొన్నారు.

గుడ్లూరు: మండలంలోని బసిరెడ్డిపాలెంకు చెందిన నాయకులు సోమవారం బుర్రాను కలిసి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా బుర్రా మాట్లాడుతూ పార్టీ విజయం సాధించిన తరువాత బసిరెడ్డిపాలెం గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. బసిరెడ్డిపాలెం సర్పంచ్ ఎండ్లూరి డేవిడ్, ఉపసర్పంచ్ విఠల్, నాయకులు నరాల మాల్యాద్రిరెడ్డి, నరాల మాలకొండారెడ్డి, వై శివరామిరెడ్డి, డి. నర్సిరెడ్డి, ఎస్ మాల్యాద్రిరెడ్డి, మల్లిఖార్జునరెడ్డి, సుధాకర్, మల్లిఖార్జునరావు, పాపిరెడ్డి, వెంకట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉలవపాడు: వైఎస్సార్ సీపీ కందుకూరు అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్‌ను కరేడు నీటివినియోగదారుల సంఘం మాజీ చైర్మన్ నల్లపురెడ్డి మధుసూధన్‌రెడ్డి తన అనుచరులతో వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా మధుసూధనరెడ్డి మాట్లాడుతూ తాను గత కొంత కాలంగా రాజకీయాలకు దూరంగా ఉన్నానని జగనన్న ఆశయాల కోసం ఆయనను ముఖ్యమంత్రిగా చేయడానికి బుర్రామధుసూధన్‌యాదవ్‌ను బలపరుస్తున్నట్లు తెలిపారు. మాజీ సర్పంచ్‌లు పరంధామిరెడ్డి, కృష్ణారావు, సుబ్బారావు, నాయకులు వినయ్, వెంకారెడ్డి, దారా శ్రీను, యానాది, అంజయ్య, ఆశీర్వాదం, నవరం శ్రీను తదితరులు ఉన్నారు.

టీడీపీ కనుమరుగు ఖాయం



సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ జిలా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి

పామూరు: తెలుగుదేశం పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరని, ఆ పార్టీలో త్వరలో కనుమరుగు కావడం ఖాయమని వైఎస్సార్ సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి రామిరెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ నాయకులకు ఎన్నికల సమయంలోనే ప్రజలు గుర్తుకు వస్తారన్నారు. గత ఐదేళ్లలో ప్రతిపక్షంగా మండలంలో ఏనాడైనా టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజల కోసం పనిచేశారా అని ఎద్దేవాచేశారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగిస్తున్న వైఎస్సార్ సీపీ మళ్లీ అత్యధిక మెజారిటీతో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మండలంలో బూటకపు చేరికలతో టీడీపీ నాయకులు కొత్త పంథాను అనుసరిస్తున్నారన్నారు. బొప్పూడిలో జరిగిన ప్రజాగళం యాత్ర అట్టర్‌ఫ్లాప్ అయిందన్నారు. ఒక్కో మండలం నుంచి పట్టుమని 100 మందిని కూడా తరలించలేని స్థితిలో టీడీపీ ఉందన్నారు. త్వరలో దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తామన్నారు. ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్.చాంద్‌బాషా, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, కోఆప్షన్ నాయబ్‌రసూల్, అంబటి కొండారెడ్డి, బూత్‌కమిటీ మండల అధ్యక్షుడు గట్లా విజయభాస్కర్‌రెడ్డి, షేక్.నాయబ్‌రసూల్, యాటా రాఘవేంద్ర, జొన్నలగడ్డ గోవిందయ్య, కందుల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని రజాసాహెబ్‌పేటలో సోమవారం రాత్రి నాయకులతో సమావేశం, గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా కల్లూరి రామిరెడ్డి మాట్లాడుతూ వైఎస్సాఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్‌గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యేగా డాక్టర్ దద్దాల నారాయణయాదవ్‌ను, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్.చాంద్‌బాషా, పార్టీ బూత్ కమిటీ అధ్యక్షుడు గట్లా విజయభాస్కర్‌రెడ్డి, రంగారెడ్డి, ఎర్రగొర్ల నరసింహం తదితరులు పాల్గొన్నారు.

ఏ కష్టమొచ్చినా అండగా ఉంటాం



కోటేశ్వరరావును పరామర్శిస్తున్న విశాల్

టంగుటూరు: కొండపి నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తనయుడు విశాల్ పేర్కొన్నారు. మండలంలోని పొందూరు గ్రామంలో ఆదివారం రాత్రి ఆయన పర్యటించారు. ఎస్సీ కాలనీలో తగరం కోటేశ్వరరావు క్యాన్సర్ ఆపరేషన్ చేయించుకున్నారని తెలిసి వారి కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఎస్సీ కాలనీలో మంత్రి సొంత నిధులతో నిర్మించిన సిమెంట్ రోడ్డును పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు ఏలూరి వంశీ, పరిటాల చక్రపాణి, రాయపాటి రామకృష్ణ, వినోద్ కుమార్ పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు : ఈఆర్‌ఓ కుమార్

కొండపి(మర్రిపూడి): సార్వత్రిక ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించే రాజకీయ పార్టీలపై చర్యలు తప్పవని ఈఆర్‌ఓ ఎ.కుమార్ హెచ్చరించారు. కొండపి తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం సాయంత్రం ఎన్నికల నియమావళిపై ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈఆర్‌ఓ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో 283 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. కొత్త ఓటర్లు దరఖాస్తు చేసుకోవచ్చని, ఫారం-7 ద్వారా ఓటు తొలగింపు దరఖాస్తులు స్వీకరించేది లేదని స్పష్టం చేశారు. మంత్రులు, ప్రజాప్రతినిధులకు ప్రొటోకాల్ వర్తించదని చెప్పారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ స్థలాల్లో ఉన్న రాజకీయ పార్టీల నాయకుల చిత్రపటాలు తొలగించినట్లు తెలిపారు. సమావేశంలో ఆరు మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పది పరీక్షలు ప్రారంభం



హనుమంతునిపాడులో పరీక్ష కేంద్రం నుంచి బయటకు వస్తున్న విద్యార్థులు



పామూరులోని పరీక్షా కేంద్రం వద్ద వేచి ఉన్న విద్యార్థులు

కనిగిరి రూరల్: పదో తరగతి పరీక్షలు తొలి రోజు కనిగిరిలో సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ప్రారంభం రోజు కావడంతో పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులు వారి తల్లిదండ్రులు, బంధువులతో సందడి నెలకొంది. తొలి రోజు 1315 మంది పరీక్ష రాయాల్సి ఉండగా 1292 మంది హాజరు కాగా 23 మంది గైర్హాజరయ్యారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల కేంద్రం చీఫ్ అధికారిగా అంజలీదేవి, జెడ్పీ గరల్స్ హైస్కూల్ కేంద్రం చీఫ్‌గా కలువ విజయలక్ష్మి, చైతన్య స్కూల్ కేంద్రం చీఫ్‌గా జి.కోటిరెడ్డి, చింతలపాలెం జెడ్పీహెచ్ కేంద్రం చీఫ్‌గా మాధవశర్మ, సెయింట్ జోసఫ్ స్కూల్ కేంద్రం చీఫ్‌గా వి.శ్రీనివాసులు, కంచర్లవారిపల్లి స్కూల్ ఏ, బీ కేంద్రాల చీఫ్‌లు రాఘవ, టి.పెద్దిరెడ్డి వ్యవహరించారు. తొలిరోజు ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు ఉన్నత పాఠశాల, సెయింట్ జోసఫ్, చింతలపాలెం స్కూల్ కేంద్రాలను తనిఖీ చేశారు.

హనుమంతునిపాడు: పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజు ఏడుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారని పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్లు రామారావు, ఆదినారాయణ తెలిపారు. పరీక్ష కేంద్రాలను ఎంఈఓలు జి.పెద్దిరాజు, ఎస్ రమణయ్య పరిశీలించారు.

వెలిగండ్ల: స్థానిక జెడ్పీహైస్కూలో సోమవారం జరిగిన పదో తరగతి పరీక్షలు మొదటి పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఏ సెంటర్‌లో 208 మంది, బీ సెంటర్‌లో 199 మంది హాజరు కాగా ఏడుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారని ఎంఈఓ దాసుప్రసాద్ తెలిపారు. ఎక్కడా ఎలాంటి పొరపాట్లు జరగకుండా, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా తగు చర్యలు చేపట్టారు.

పామూరు: మండలంలో తొలి రోజు పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజు 719 మంది విద్యార్థులకు గాను 704 మంది హాజరు కాగా 15 మంది గైర్హాజరయ్యారు. పరీక్షలను చీఫ్ సూపరింటెండెంట్‌లు మందాకుమారి, సీహెచ్ బాలకృష్ణ, బి.డేవిడ్, ఎ.సురేష్, షేక్.అబ్దుల్ సుబాన్, డీఓలు రమేష్, జి.నాగేంద్రరావు, ఎస్.లక్ష్మి రెడ్డి, బి.చిరంజీవులు, ఎస్‌కే.షరీఫ్‌లు పర్యవేక్షించగా పరీక్షా కేంద్రాలను ఎంఈఓ గరికపాటి కరుణకుమారి తనిఖీచేశారు.

సీఎస్‌పురం(పామూరు): సీఎస్‌పురంలోని 2 పరీక్షా కేంద్రాల్లో 10వ తరగతి వార్షిక పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. మొదటిరోజు తెలుగు పరీక్షకు 354 మంది విద్యార్థులకు గాను 349 హాజరుకాగా ఐదుగురు గైర్హాజరయ్యారు. పరీక్షలను చీఫ్ సూపరింటెండెంట్‌లు ఎం రామస్వామి, చావా శ్రీనివాసులు, డీఓలు బాషా, సయ్యద్ ఖాదర్‌వలిలు పర్యవేక్షించగా పరీక్షా కేంద్రాలను మండల విద్యాశాఖాదికారులు జే.ప్రసాదరావు, రాజాల కొండారెడ్డి తనిఖీ చేశారు.



కనిగిరి పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులు

మర్రిపూడి: కొండపి నియోజకవర్గంలో పదో తరగతి పరీక్షలు సోమవారం పకడ్బందీ ఏర్పాట్ల మధ్య ప్రారంభమయ్యాయి. మర్రిపూడి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రాల్లో 321 మందికిగాను 317 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎంఈఓ ఎంవీవీ రంగయ్య తెలిపారు.

సింగరాయకొండ: మండలంలోని పరీక్ష కేంద్రాల్లో 822 మంది విద్యార్థులకుగాను 799 మంది హాజరయ్యారని ఎంఈఓ బి.శివన్నారాయణ తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద సీఐ దాచేపల్లి రంగనాథ్ పర్యవేక్షణలో ఎస్సై టి.శ్రీరామ్, ఏఎస్సై షేక్ మహబూబ్ బాషా, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

కొండపి : మండలంలో పదో తరగతి పరీక్షలకు 584 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎంఈఓ కె.సురేఖ తెలిపారు. గురుకుల పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, చాణక్య ఉన్నత పాఠశాలలోని కేంద్రాలకు 593 మందికిగాను 9 మంది విద్యార్థులు హాజరు కాలేదని వివరించారు.


టంగుటూరు: టంగుటూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 134 మందికిగాను 130 మంది, భాష్యం హై స్కూల్లో 104కు మందికిగాను 104 మంది, శ్రీ చైతన్య హైస్కూల్లో 97 మందికిగాను 96 మంది, మర్లపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 227కి 219 మంది హాజరయ్యారని ఎంఈఓ తెలిపారు. ఎస్సై నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

గుడ్లూరు: పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో 180 మంది విద్యార్థులకు గాను 178, శ్రీ చైతన్య కేంద్రంలో 177 మంది విద్యార్థులకు గాను 165 మంది హాజరైనట్లు ఎంఈఓ శ్రీనివాసరావు తెలిపారు. రెండు పరీక్షా కేంద్రాలను డిప్యూటీ డీఈఓ శ్రీనివాసులు తనిఖీ చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మాస్ కాపీయింగ్ జరగకుండా చూడాలని రెండు కేంద్రాల చీఫ్‌లకు సూచించారు.


ఉలవపాడు: మండల పరిధిలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండల పరిధిలో మొత్తం 5 కేంద్రాలను కేటాయించారు. ఉలవపాడు లోని ఉన్నతపాఠశాల, జూనియర్ కళాశాల, సాయి హైస్కూల్, చాకిచర్ల జెడ్పీ హైస్కూల్, రామాయపట్నం జెడ్పీ హైస్కూల్‌లో పరీక్షలు నిర్వహించారు. తొలిరోజు తెలుగు పరీక్షకు 588 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 28 మంది గైర్హాజరయ్యారు.

లింగసముద్రం: స్థానిక కేఆర్ జెడ్పీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెదపవని భోరావ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. కేఆర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 228 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా ఆరుగురు గైర్హాజరయ్యారు. పెదపవని భోరావ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 175 మందికి గాను 174 మంది హాజరయ్యారు. కేఆర్ జెడ్పీ ఉన్నత పాఠశాలను స్క్వాడ్ అధికారులు తనిఖీ చేశారు. ఈ రెండు పరీక్షా కేంద్రాలను ఎంఈఓ 2 శివకుమార్ పరిశీలించారు.


కందుకూరు రూరల్: పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలో మొత్తం ఏడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. సోమవారం జరిగిన పరీక్షలకు 20 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని ఆయా పరీక్షా కేంద్రాల చీఫ్‌లు నరసింహమూర్తి, బండి సుబ్బారావు, కె.వెంకటేశ్వర్లు, సాహుల్, ఎన్.ఇందిరమ్మ, పీవీ.రామ్మోహన్, ద్వారకారాణిలు తెలిపారు.



సింగరాయకొండ బాలికల ఉన్నత పాఠశాల వద్ద బందోబస్తులో సీఐ రంగనాథ్ తదితరులు



ఉలవపాడు జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులు, తల్లిదండ్రులు



టంగుటూరులో బందోబస్తు నిర్వహిస్తున్న ఎస్సై నాగేశ్వరరావు

వైఎస్సార్ సీపీలోకి వలసలు



పార్టీలోకి ఆహ్వానిస్తున్న దద్దాల, చింతలచెర్వు

పీసీపల్లి: మండలంలోని చినవరిమడుగులో సర్పంచ్ నరేంద్ర, వార్డు మెంబర్ కొడవటిగంటి రాజారావు ఆధ్వర్యంలో 20 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరాయి. వీరికి పార్టీ నియోజకవర్గ అభ్యర్థి దద్దా నారాయణ యాదవ్, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కొడవటి గంటి యేసు, కృపారావు, ఏసురత్నం, ఇమ్మానియేల్, బదర్ల సురేష్, బదర్ల భూషణం, షేక్ నాగూర్ బాషా, మాదాల మల్లికార్జున , తుమ్మల మాలకొండయ్య, నాగేశ్వరరావు తదితరులు పార్టీలో చేరారు.

271 పొగాకు బేళ్లు తిరస్కరణ

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో సోమవారం వివిధ కారణాలతో 271 బేళ్లను వ్యాపారులు తిరస్కరించారు. లో గ్రేడ్ రకానికి వ్యాపారులు సరైన ధర అందించడం లేదని రైతులు వేలాన్ని కొంత సమయం నిలిపివేశారు. దీంతో బోర్డు అధికారులు చర్చలు జరిపి వేలాన్ని తిరిగి ప్రారంభించారు. టంగుటూరు, జరుగుమల్లి, వావిలేటిపాడు, సాదువారిపాలెం గ్రామాల రైతులు 871 బేళ్లను వేలానికి తీసుకురాగా వాటిలో 600 కొనుగోలయ్యాయి. గరిష్ట ధర రూ.231, కనిష్ట ధర రూ.220, సరాసరి ధర రూ.226.25 పలికింది. వేలంలో మొత్తం 22 మంది వ్యాపారులు పాల్గొన్నారని నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.